


# బరువు

—అమరావతి

శ్రీ కె.రామేశం,

జిల్లా కలెక్టరు, విశాఖపట్నం.

''మీరు ఒక లక్షా యాభైవేల రూపాయల మేరకు ప్రభుత్వ ధనాన్ని నిర్దేశించిన విధంగా కాక వేరేవిధంగా వినియోగించి అపచర్యకు పాల్పడినారు. ఇందుకు అంగీ

**కారం తెలుపుతూ మీరు రాజీ నామా చేయవలసిందిగా సలహా ఇవ్వడమైనది. మీరు దానికి అంగీక రించనిచో మిమ్ములను సస్పెండ్ చేసి శాఖాపరమైన చర్య తీసుకో బడుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది''.**

**ఆర్. పరమేశ్వరరావు**
**ఛీఫ్ సెక్రటరీ,**
**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం.**

**దీనంతటికీ కారణం నెలరోజుల క్రితం జరిగిన ఒక సంఘటన.**

* * *

సాయంకాలం ఆరు గంటలవుతోంది. నా డఫేదారు పోలిపల్లి కారు ఆగగానే వేగంగా వచ్చి కారు వెనక తలుపు తెరిచి పట్టుకున్నాడు. నేను కారు దిగి కొద్ది సెకండ్లపాటు అక్కడ నిలుచున్నాను. పోలిపల్లి కారు తలుపుని శబ్దం లేకుండా మూసి రెండు చేతులు కట్టుకొని నిలబడి ''ఇదే ఇల్లు సార్. నిన్న సూసెల్లావండి. లోనకెళ్ళి ఆర్ని పిలవమంతారా?'' అని అడిగేడు.

నేను ఇంటి లోపలినుండి సన్నగా మ్రోగుతున్న తుంబుర నాదంతోబాటు మృదువుగా వినిపిస్తున్న ఒక రాగం ఆలాపనను శ్రద్ధగా వింటున్నాను. ఈలోపుగా డ్రైవర్ సిరాజ్ నాకు సమీపంగా వచ్చి నేను వింటున్నదేమిటో గ్రహించి పది సెకండ్లపాటు ఏమీ మాట్లాడకుండా తాను కూడా విన్నాడు. అప్పుడు నాకు మరికొంచెం దగ్గరై అది 'బిలావల్' రాగం బాబు అన్నాడు.

''చాలా నున్నగా వుంది కదా!'' అన్నాను. ఇటు వేపు తిరిగి చూస్తే పోలిపల్లి ''లోనకెళ్ళి కుర్సీ ఎయ్యమంతారా?'' అన్నాడు.

నేను అక్కర్లేదన్నట్టుగా చెయ్యి ఊపి కారుకి చేరబడ్డాను. సిరాజ్ నా వీపు కారుకి తాకకముందే తన రుమాలు పెట్టి అక్కడ (దుమ్ము వుందా లేదా అని ఆలోచించకుండానే) శుభ్రం చేశాడు. 'థాంక్యూ సిరాజ్. మేము ఈ రాగాన్ని శంకరాభరణం అంటాము'' అన్నాను.

''ఎస్, సార్''


రాగం ఆలాపన ఇంటిముందరి గదిలోంచి వినవస్తోంది. కిటికీ తలుపులు పైరెండూ మాత్రం తెరిచి వున్నాయి. రెండు నిముషాలపాటు ఆ ఆలాపనను తన్మయంగా విన్నాము. అప్పుడు ఒక ఏడెనిమిదేళ్ళ పాప చేతిలో ఒక చిన్న స్టీలు గ్లాసుతో వచ్చి తుర్రుమని నాలుగు మెట్లు ఒక్కదాటులో ఎక్కేసి ముందు తలుపు తోసింది. లోపలికి వెళ్ళి ''అమ్మమ్మగారూ, ఈ గ్లాసుకి తలగోసి పంచదార ఇమ్మండండి, మా అమ్మ'' అని పలికిన మాటలు ఆ సంగీతాన్ని మింగేసి వెలువడ్డాయి. ఆలాపన సాగుతూనే వుంది.పాపాయి పంచదార గ్లాసు పుచ్చుకుని మెట్లు జాగ్రత్తగా దిగింది. ఒక పెద్దావిడ ద్వారం వరకు వచ్చి మమ్మల్ని చూశారు. కారు తమ ఇంటికేనని ఆమెకు అర్థమైపోయింది. వయస్సుకు తగినంత ఉత్సాహం తెచ్చుకొని మెట్లు దిగి మాకు దగ్గరగా వచ్చి వొళ్ళంతా పైటచెంగుతో కప్పుకొని నమస్కారం చేసింది. ''రండిబాబూ. మావారి పాట వినాలని వచ్చారా! ఎంత ఆనందం'' అని, మా ప్రమేయం లేకుండానే వెనుకకు తిరిగి మెట్లెక్కి ద్వారం దాటి రెండవ తలుపు కూడా తెరిచి పట్టుకుంది. తల ఎడమవైపుకు తిప్పి నాదం వస్తున్న వైపుగా ఏదో మాట్లాడినట్టు కనపడింది. నాదం ఆగిపోయింది. 65-70 వయసున్న ఒకాయన పంచె కుచ్చిళ్ళు బిగించుకుంటూ ద్వారం వద్దకు వచ్చి ''దయచేయండి. దయచేయండి'' అన్నాడు.


రెండు నిముషాలు కూడా వినలేదు. శంకరాభరణం రాగంలో ఇమిడివున్న స్పష్టత, మెత్తదనం ఆ రెండు నిముషాలు ఆలాపనలోనే ఆయన నా తలలో ఒకానొక తక్షణ చర్యాత్మకమైన సూది మందు లాగా గుచ్చేశాడు. నేను వచ్చిన పనిని కొంత సేపు వాయిదావేసి ఆయన సంగీతాన్ని ఆస్వాదించాలన్న ప్రలోభంలో పడిపోయాను. మెట్లెక్కి లోపలకు వెళ్ళాను. అక్కడ పాతకాలపు కర్రకుర్చీ ఒకటి వుంది. దానిమీద నన్ను కూర్చోబెట్టి ''తమకు ఇంతకంటే మంచి ఆసనాన్ని సమకూర్చలేకపోయాను. మన్నించండి'' అని తాను వెళ్ళి గదిలో ఒక మూలన పరిచి వున్న నలుచదరపు చిన్ని తివాచి మీద కూర్చుని తంబురా పట్టాడు. ''తమరెవరో నేనెరుగను. కాని నేనిప్పుడు శంకరాభరణం సాధన చేసుకుంటున్నాను. తమకి ఆమోదం కాదంటే తమరు కోరినదే పాడుతాను''.

''శంకరాభరణం ప్రాథమికంగా సాయంకాల రాగమేనని నేను చదివాను. దానినే దయచేయించండి'' అన్నాను. ఆయన మళ్ళీ తంబూరా మీద సాపాసాలు పలికించి కళ్ళు మూసుకున్నాడు. నేను పక్కకు తిరిగి ముసలామెకు సంజ్ఞ చేశాను. ఆమె వంగి తన చెవిని నా స్వరానికి అందుబాటులోకి తెచ్చుకుంది. నేను రెండు చేతులూ బరువులెత్తే భంగిమలో పెట్టి ''అబ్బాయిగారు లేరామ్మా?'' అన్నాను. ఆవిడ కుడిచేతిని ముడిచి బొటనవేలితో ''లోపలున్నాడు'' అనే సంజ్ఞ చేసింది. నేను నా కుడి చేయి నాలుగు వేళ్ళు దగ్గరకు చేర్చుకుని ''పిలవండి'' అనే సంజ్ఞ చేశాను.

ప.ని.ద.ప.మ.ప.ద.దా. ప మగమపదాని నిద పమగరిస గమపదనిస - అంటూ ఒక పద్ధతిలో శంకరాభరణాన్ని తెచ్చి నా చెవులలో పోసి నా మెడకు వుచ్చులాగా బిగిస్తున్నాడు.

అబ్బాయి పేరు 'సారంగదేవుడు'. ఇతడు సంగీత విద్వాంసుడైన అప్పల నరసింహయాజి గారి ఏకైక పుత్రుడు. అయ్యవారికి బయట తిరిగే కాలి బలము వున్నన్నినాళ్ళు అక్కడా అక్కడా పాఠాలు చెప్పి పిల్లవాడిని కొంతవరకు దారిలో పెట్టాడు. లేకలేక కలిగిన ఆ బిడ్డకు కండపుష్టి వున్నంతగా జ్ఞానతృష్ణ లేదు. పదవ తరగతి వద్దెక్కే లోపుగా రెండుచోట్ల దూడ వేశాడు. డిటెంషన్లు అమలులో లేవు కనుక పది వరకు వచ్చి అక్కడ మూడేళ్ళు గడిపి 20 వయస్సుకి 10 అనిపించుకున్నాడు. కాని ఏవిధంగానూ తీసేయతగినవాడు కాడు. ఆటలలో నిపుణుడు. కుస్తీపట్లలో నిష్ణాతుడు. అటు వెళ్ళి ఇటువెళ్ళి చివరకు జిల్లాలోని వ్యాయామశాలలన్నింటినుండి ఎంచిన బరువు మోతగాళ్ళు నలుగురైదుగురిలో ఒకడుగా తేలాడు. ఇపుడు రాష్ట్ర క్రీడామండలి వారి దృష్టికి ఎక్కాడు. ఈ నగరంలోని ఒకానొక పారిశ్రామికవేత్త, ఇతగాడు బరువు మోతలు సాధన చేసుకోవడానికి అవసరమైన సాధనసంపత్తిని సమకూర్చిపెట్టాడు. అంతేకాక పెరటివైపు గోడను అనుసరించి వున్న ఖాళీ స్థలంలో ఒక పటిష్టమైన షెడ్ కట్టించి ఇచ్చాడు. ఈ సారంగదేవుడు తాను సాధన చేసుకుంటూ తనకంటే చిన్నవాళ్ళకు చిన్న బరువులు





# కరణ్ వెనుక యాష్ జోహార్

**తం**డ్రి యాష్ జోహార్ పోయిన తర్వాత డైరెక్టర్ కరణ్ జోహార్‌కి చాలా వెలితిగా వుంది. కరణ్ క్రియేటివిటీని పూర్తిస్థాయిలో ఎంకరేజ్ చేసిన వ్యక్తి యాష్. నాన్న లేడంటే ఇంకా నాకు నమ్మబుద్ధి కావడంలేదు. నా శక్తి అంతా ఆయనే. నాకు సినిమా తీయడం తెలుసు. అయితే సినిమా తీయడానికి ఏమి అవసరమో నాకు తెలియదు. షూటింగ్ స్పాట్‌లో నేను కోరిన వస్తువులన్నీ క్షణాల్లో ఎలా వచ్చేవో నాకు అప్పుడు తెలియనే తెలియదు. నా సినిమా బావుందనిపించుకోవడం వెనుక ఎంతో మంది నిద్రలేకుండా పని చేసేవాళ్లు. ముఖ్యంగా, నా తండ్రి. నాలాగా తండ్రిని కోల్పోయిన వాళ్ల కోసం దేవుడు ప్రత్యేకంగా తన చేతిని అందిస్తాడేమో'' అంటున్నాడు కరణ్.

ఎత్తే విద్యను సాంకేతిక నైపుణ్యంతో బోధిస్తున్నాడు. తండ్రిగారి నుండి ఇతనికి కావలసిన పౌష్టిక ఆహారం తగినంత పరిమాణంలో లభ్యం ఆవడం లేదు. అయినా ఏటికి ఎదురీది తన విద్యలో తనకున్న నిపుణత ఆధారంగా బహుమతుల రూపంలోనూ కానుకల రూపంలోనూ తాను తింటూ శిష్యులకింత పెడుతూ కొంతకాలంగా కొంతమేరకు ప్రయోజకుడనిపించుకుంటున్నాడు. అంతేకాక తండ్రిగారిని ఎవ్వరూ సంగీత కచేరీలు చేయమని కాని పాఠాలు చెప్పమని కాని ఆహ్వానించటం లేదు. కనుక తానే తల్లిదండ్రులకు చేయూతగా వుండవలసి వస్తుందని గ్రహించినవాడు.

ఇప్పుడు రాష్ట్ర క్రీడామండలి ఈ సారంగదేవుడు మొన్నటి రాష్ట్రస్థాయి క్రీడోత్సవాలలో కనబరచిన ప్రతిభను గుర్తించి అప్పటికి ఒక రజత పతకంతో సరిపెట్టినా ఒకానొక ప్రత్యేక బహుమతిగా ఒక లక్షా యాభైవేల రూపాయల నగదు బహుమతిని అందజేయమని నాకు అప్పగించారు,

సారంగదేవుడు నేను ఆశించినంత త్వరగా నా సన్నిధికి రాలేదు. లోపల శిక్షణ జరుగుతోంది. దానిని ఒక కొలిక్కితెచ్చి అతడు వచ్చేసరికి అప్పల నరసింహయాజి గారు నా మెడలో వేసిన శంకరాభరణం నా గుండెను మెదడును ప్రేమగా తడిమి శ్యామశాస్త్రుల వారి 'సరోజ దళనేత్రి' కృతి 'కోరివచ్చిన' చరణం దాటి కొంచెం నెరవు చేసి 'సామగాన వినోదిని' వచ్చేసింది. ఒక్క నిముషంలో పూర్తయింది.

నేను లేచి నిలబడి యాజి గారికి ఒక నమస్కారం పెట్టాను. ''అంతరాయం కలిగించినందుకు క్షమించండి. నిజానికి నేను వచ్చినది తమ కుమారుడికి ఆర్థిక సత్కారము చేయాలని. కాని అదృష్టం మీ సంగీతం ద్వారా నాకు లభ్యమైంది. ఇప్పుడు ఈ నగదును ఎవరికి ఇవ్వాలో తెల్చుకోవడానికి నాకు ఇంతకుముందు కలిగిన అనుభవం సరిపోవడం లేదు. మీ అబ్బాయి ప్రతిభను రాష్ట్ర క్రీడా మండలి వారు గుర్తించి నగదు బహుమతిని అందజేయమన్నారు. కాని నేను ఇక్కడ కూర్చుని మీ గత వైభవమంతా పొరలు పొరలుగా ఆకళింపుకి తెచ్చుకున్నాను. నా ఇల్లాలు కిర్లంపూడి రాధ ఈ నగరపు బిడ్డ. చిన్నతనంలో మీ వద్దనే సంగీత పాఠాలు నేర్చుకుంది. నేను కాకినాడలో ట్రైనింగు అవుతూ వుండిన రోజులలో అక్కడి సరస్వతీ గానసభ వారు మిమ్మల్ని శాలువాతో సత్కరించారు. ఆరోజు మీరు బెహాగ్ రాగంలో ఒక భజన ఎత్తుకుని దానికి గ్రహభేదం చేసి రామదాసు కీర్తనకు మార్గం చెప్పారు.

ఐదేళ్ళ క్రితం నేను శ్రీకాకుళం జిల్లా టెక్కలిలో సబ్ కలెక్టరుగా వున్నప్పుడు అక్కడి గ్రామంతలగాం వారి ''శారద సంగీత పీఠం'' మీకు 'సంగీత లహరి నిపుణ' అనే బిరుదునిచ్చారు. ఆ బిరుదు పత్రాన్ని నేనే తమకు అందజేశాను. ఏతావాతా నేను మిమ్ములను ఇక్కడ కాకతాళీయంగా చూసి గ్రహించినదేమంటే తమ శిష్యులు తమకు భృతిని ఇచ్చారు. తమను ఆదరించిన వారు బిరుదులూ సన్మాన పత్రాలు శాలువలూ ఇచ్చారేకాని ధనరూపంగా మీరు సుఖపడేటంతగా ఏమీ ఇవ్వలేదు. మీ అబ్బాయి చూడండి. గట్టిగా పాతికేళ్ళు లేవు. నేను తక్కువ చేసి మాట్లాడుతున్నానని అనుకోకపోతే ఇతడికి తన శక్తి ఏమిటో తెలుసు. దానిని నగదుగా మార్చుకోవడమూ తెలుసు. మీ అబ్బాయికి ఏ బ్యాంకులోనూ ఎకౌంట్ లేదని మా విచారణలో తేలినందువల్ల ఇతని బహుమతిని నగదు రూపంలోనే, స్వయంగానే తెచ్చాను. ఇప్పుడు మిమ్మల్ని చూశాక ఈ నగదు అతనికి ముట్టచెప్పడం కంటే మీకు సమర్పించడమే సమంజసమని తోచింది. నేను ఈ జిల్లాకు కలెక్టర్‌ను. అంతేకాక న్యాయశాస్త్ర నిబద్ధుడైన మేజిస్ట్రేటును కూడా. అందుకని మీకే ఇచ్చేస్తున్నాను. దీన్ని మీరు పుత్రోత్సాహంగా స్వీకరించవచ్చు.''

సిరాజ్, పోలిపల్లి ఒక ఫైల్ తెచ్చి ఇచ్చారు. దానిలో వున్న (టైపుచేసిన) రసీదు మీద యాజి గారి సంతకం తీసుకున్నాను. నా బ్యాగులో వున్న నగదు ఒక లక్షా యాభైవేల రూపాయలను ఆ శుక్రవారం సాయంకాలం సంధ్యా సమయానంతరం యాజిగారి పాదాల దగ్గర వుంచి వారికి సమర్పించుకున్నాను. అక్కడ నేను తప్ప అందరూ నిర్ఘాంతపడి చూశారు. నేను మాత్రం ఒకానొక విభ్రమలో మునిగి వున్నాను. సారంగదేవుడి భుజం మీద చేయిపెట్టి ''థాంక్యూ బాబూ. నీ ప్రతిభ ఆధారంగా ఒక విద్వాంసుడి దర్శనం అయ్యింది. నీవు తప్పకు వృద్ధిలోకి వస్తావు'' అని చెప్పి చకచకా ఆ ఇల్లు వదిలి కారుచేరి నా తలుపు నేనే తెరుచుకుని లోపల కూర్చున్నాను.

అంతా నిశ్శబ్దం...

* * *

చిన్నప్పుడు దేహబలం కంటే బుద్ధిబలం గొప్పదని వ్యాసాలు వ్రాసి బహుమతులు తెచ్చుకున్నాను. నిజ జీవితంలో తేడా కనిపిస్తోంది. ఒక సంగీత విద్వాంసుడికి గాని ఒక మహాకవికి గాని లభించని ధన కీర్తిప్రతిష్టలను ఒక బరువులెత్తే వానికో వందలకొద్దీ పరుగులు చేసేవానికో, ఎన్నో రెట్లు గానూ మోయలేనంతగానూ విదేశాల నుంచి అప్పులు తెచ్చి అయినా సరే ముట్టచెప్తున్నాము. ఈ వివక్ష విషయంలో పునరాలోచన చేయాలని తలపోసే నావంటి వారికి రాజీ(నామా) మార్గమే శరణ్యం కావచ్చు. ★